## మహిళా ఆటోడ్రైవర్లకు సన్మానం



వట్టినాగులపల్లిలోని డీఆర్‌సీ కేంద్ర పర్యటనలో భాగంగా శనివారం విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ పరిపాలన విభాగం డైరెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌లు స్వశక్తితో స్వచ్ఛ ఆటోను నడుపుతూ జీవనం సాగిస్తూ మన్ననలను పొందుతున్న మహిళా ఆటో డ్రైవర్లు సుశీల, మహేశ్వరిలను సన్మానించారు. –మణికొండ, సెప్టెంబర్ 30

## శ్రమదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మణికొండ, సెప్టెంబర్ 30: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏక్ దిన్ ఏక్ తారీఖ్ ఏక్ గంట శ్రమదాన కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామని ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న ఈ కార్యక్రమం పరిసరాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా ఏక్ దిన్ ఏక్ తారీఖ్ ఏక్ గంట సేవా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

## ఆహార భద్రత కమిటీ ఏర్పాటు

మణికొండ, సెప్టెంబర్ 30 : నార్సింగి పురపాలక సంఘం పరిధిలోని రెస్టారెంట్లు, ఫుడ్‌కోర్టులు, ఇతర హోటళ్లల్లో ప్రజలకు అందించే ఆహారాల్లో ఏవైనా కలుషితమైన పదార్థాలు, కుళ్లిన ఆహారం ఇతర సమస్యలేమైనా ఉంటే తక్షణమే మున్సిపాలిటీ పుసేసెఫ్టీ(ఆహారభద్రత) కమిటీకి ఫిర్యాదు చేయాలని మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని అనేక రకాల హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, వసతిగృహాలు, ఫంక్షన్‌హాళ్లు, మెస్‌లలో కల్తీ పెరుగుతుందనే ఫిర్యాదు ప్రజల నుంచి వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ చట్టం యాక్టు 2006 కేంద్ర యాక్టు 34 ప్రకారం కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి సమస్యలైనా తక్షణమే 9121526917 నంబర్‌కు సంప్రదించి సమాచారం అందించాలని అధికారులు కోరారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి నీలిమ

బండ్లగూడ, సెప్టెంబర్ 30 : విద్యార్థులు చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి నీలిమ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి అంకిత్ శర్మ, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణాగౌడ్, హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయులు శ్యామ్‌ప్రసాద్, లీగల్ ఎయిడ్ సభ్యులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి, కోర్టు సిబ్బంది నరేశ్‌గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

## రాళ్లగూడలో లడ్డూ వేలంపాట



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ హనుమాన్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం శనివారం జరిగింది. లడ్డూ వేలం పాటలో రాళ్లగూడకు చెందిన శివారెడ్డి రూ. 4లక్షల 61 వేలకు కైవసం చేసుకున్నాడు. జంగారెడ్డి, ప్రశాంత్ రెడ్డి,జగన్‌మోహన్‌రెడ్డి,మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. –శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 :

**దర్గా కలీజ్‌ఖాన్‌లో..**

బండ్లగూడ, సెప్టెంబర్ 30 :దర్గా కలీజ్‌ఖాన్‌లో శ్రీరామభక్త సమాజం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో బీఆర్‌ఎస్ నాయకుడు మల్లేశ్‌యాదవ్ కుటుంబ సభ్యులు రూ. 1 లక్ష 25వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- పేదలకు అండగా సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బండ్లగూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, సెప్టెంబర్ 30 : నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.6 కోట్ల 50లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని వారికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి వంటి పథకాల పేదలకు అండగా ఉంటున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, భూపాల్‌గౌడ్, అస్లాంబిన్ అబ్దుల్లా, ముద్దం రాము, మాలతి నాగరాజ్, ఆసియా ఖాజ, పుష్పమ్మ శ్రీనివాస్, శ్రీలత సురేశ్‌గౌడ్, సాగర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు మాలా కీరత్నం, బీజేఎంపీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, నాయకులు పాండు, గోపాల్, టింకు, రజక్, రాజిరెడ్డి, సుందర్‌గౌడ్, మహేశ్, నరేశ్, సంపత్‌కుమార్, రాజు, చేగూరి రాజు, సాయిబాబా, వెంకటేశ్, రాజు నాయక్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి**

బండ్లగూడ, సెప్టెంబర్ 30 : మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని రాజేంద్రనగర్ పరిధిలోని డెయిరీ ఫాం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్ స్వామినాథన్ సేవలు మరువలేనివి



ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతున్న రిజిస్ట్రార్ వెంకటరమణ

వ్యవసాయ యూనివర్సిటీ, సెప్టెంబర్ 30: హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగానికి చేసిన సేవలు మరవలేనివని ప్రొ. జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా.ఎం, వెంకటరమణ అన్నారు. శనివారం వర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ స్వామినాథన్ సంతాప సభనుద్దేశించి రిజిస్ట్రార్ మాట్లాడారు. స్వామినాథన్ దేశంలోని పంటల సంవృద్ధి, మహిళా రైతు స్వయం సమృద్ధితో పాటు గిట్టు బాటు ధరలకు ఆయన పలు సూచనలు చేశారన్నారు. పదేళ్ల క్రితం ఎడారిగా ఉన్న మన ప్రాంతం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అనతి కాలంలోనే సస్యశ్యామలం కావడానికి, ఆదర్శ పాయుడు స్వామినాథన్ అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, ఎత్తిపోతలతో సాగు నీటి రంగాన్ని అభివృద్ధి చేయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణను ఎంతగానో ప్రశంసించారని అన్నారు. అంతకు ముందు స్వామినాథన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల వ్యవసాయ శాస్త్రవేత్తలు , బోధన, బోధనేతర సిబ్బంది.పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న డీన్ చిన్నానాయక్

**వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు..**

వ్యవసాయ యూనివర్సిటీ: వ్యవసాయ అనుబంధాలకు మార్పులకు అనుగుణంగా తన జీవిత కాలమంతా పనిచేసిన మహాను బావుడు స్వామినాథన్ అని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ చిన్నా నాయక్ అన్నారు. శనివారం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్వామినాథన్ సంతాప సభలో చిన్నా నాయక్ పాల్గొని మాట్లాడారు. ఓఎస్‌ఏ డా.సాయి కృష్ణ , కళాధర్ బాబు ,నాగహర్షిత, నిరోష, మానస, శ్రీరాములు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



మాట్లాడుతున్న మల్కారం సహకారం సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్ తెలిపారు. శనివారం మండలంలోని మల్కారం సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బుర్కుంట సతీశ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. నాబార్డు రూ. కోటి 11 లక్షలు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంతో ప్రభుత్వ రెండు ఎకరాల స్థలంలో గోదాంతో పాటు కార్యాలయం నిర్మాణం పనులు చేపడుతున్నట్లు వివరించారు. 2018లో సంఘం పరిధిలోని 323 మంది సభ్యులకు గాను 1,38,87,041 రూపాయలు ఉండగా వారిలో 279 మందికి రుణమాఫీ 1,16, 81,626 రూపాయలు అయినట్లు తెలిపారు. 44 మంది సభ్యులకు త్వరలో రుణాలు మాఫీ అవుతాయన్నారు. దీర్ఘకాలిక రుణాలు 2కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. డైరెక్టర్లు రవికాంత్‌రెడ్డి,బాల్‌రాజ్‌గౌడ్, బోనగిరి సత్తయ్య, రెడ్యానాయక్, బీఆర్‌ఎస్ రైతు విభాగం అధ్యక్షుడు యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## మేరా మిట్టి..మేరా దేశ్..



మేరా మిట్టి..మేరా దేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మదన్‌పల్లి పాతతండా గ్రామ సర్పంచ్ రవీందర్‌నాయక్ తెలిపారు. శనివారం మదన్‌పల్లి పాతతండాలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ మట్టిని సేకరించారు. వైస్ ఎంపీపీ నీలంనాయక్, వార్డు సభ్యులు కారోబార్ నరేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు. – శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 :